ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:05.05.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళం ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

2. దేశవ్యాప్తంగా ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల వద్ద ఎలాంటి కొరత లేదని ప్రభుత్వం తెలిపింది.

3. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, మధ్యప్రాచ్య గల్ఫ్ ప్రాంతంలోని నౌకలపై ఇరాన్ దాడులను తీవ్రతరం చేయడంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు 6 శాతం మేర పెరిగాయి.

4. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా రాత్రి ముంబైలో జరిగిన మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ పై - ముంబై ఇండియన్స్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

--------------------------

**REV PM MODI - BJP**

పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళం ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రజలు భారతదేశ ప్రజాస్వామ్యంపై, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిపై నమ్మకం ఉంచారన్నారు. ప్రజల విశ్వాసంతో కమలం మళ్లీ వికసించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను అభినందించారు. గెలుపోటములు రాజకీయాల్లో భాగమని, భారతదేశాన్ని ఎందుకు

ప్రజాస్వామ్యానికి తల్లి అని పిలుస్తారో ప్రపంచం ఈసారి గమనించిందని మోదీ పేర్కొన్నారు. ఇది భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగం సాధించిన విజయమని అన్నారు.

**S/B – PM MODI**

ప్రస్తుతం దేశంలోని 20 కంటే ఎక్కువ రాష్ట్రాల్లో బీజేపీ-ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయని, ప్రజలే దేవుళ్ళు అనేది బీజేపీ మంత్రమని ప్రధానమంత్రి పేర్కొన్నారు. పార్టీ ప్రజల సేవకే అంకితమైందని, అందుకే ప్రజలు బీజేపీపై మరింత నమ్మకాన్ని ఉంచుతున్నారని చెప్పారు. బీజేపీ ఉన్న చోట సుపరిపాలన, అభివృద్ధి ఉంటాయని ప్రజలు గమణిస్తున్నారని ప్రముఖంగా ప్రస్తావించారు.

**S/B – PM MODI**

అస్సాం ప్రజలు వరుసగా మూడోసారి బీజేపీ-ఎన్డీఏపై నమ్మకం ఉంచి హ్యాట్రిక్ విజయాన్ని అందించారని మోదీ గుర్తుచేశారు. అస్సాం చరిత్రలో ఇదొక గొప్ప ఘట్టమని, ముఖ్యంగా టీ ఎస్టేట్ ప్రాంతాల్లో బీజేపీకి అపూర్వ మద్దతు లభించిందని పేర్కొన్నారు.
పశ్చిమ బెంగాల్‌లోని ప్రతి పౌరుడికి హామీ ఇస్తూ, రాష్ట్ర మెరుగైన భవిష్యత్తు కోసం బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఉంటుందని, యువతకు ఉపాధి లభిస్తుందని, వలసలు ఆగిపోతాయని ,చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆయుష్మాన్ యోజనకు ఆమోదం తెలుపుతామని వెల్లడించారు.
బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. నాలుగు రాష్ట్రాలు ,ఒక కేంద్రపాలిత ప్రాంత ప్రజలు బీజేపీ-ఎన్డీఏపై చూపిన విశ్వాసానికి ధన్యవాదాలు తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్ , పుదుచ్చేరి ఫలితాలు మోదీ నాయకత్వంపై ప్రజలకున్న అచంచలమైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు. కార్యకర్తల కృషి , అంకితభావం వల్లే పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ భారీ విజయాన్ని సాధించిందని నబిన్ పేర్కొన్నారు.

**NSD**

------------------------------

**REV OVERALL ASSEMBLY POLLS**

దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో.. పశ్చిమ బెంగాల్ లో బీజేపీ భారీ ఆధిక్యంతో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికి, స్వాతంత్ర్యానంతరం బెంగాల్‌లో బీజేపీ తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భవానీపూర్‌లో సువేందు అధికారి చేతిలో ఓటమిపాలయ్యారు. అస్సాంలో బీజేపీ-ఎన్డీఏ కూటమి వరుసగా మూడోసారి విజయాన్ని సాధించింది. ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ జలుక్‌బారి నుండి విజయం సాధించారు.కేరళంలో యూడీఎఫ్ 99 స్థానాలతో ఘనవిజయం సాధించి అధికారాన్ని దక్కించుకుంది. అయితే, ధర్మడం నుండి ముఖ్యమంత్రి పినరయి విజయన్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

తమిళనాడులో నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ అరంగేట్రంలోనే రికార్డ్ సృష్టించి, అతిపెద్ద పార్టీగా అవతరించింది. కోలత్తూరులో ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ టీవీకే అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు.

పుదుచ్చేరి లో ఎన్. రంగస్వామి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి 18 స్థానాలతో స్పష్టమైన మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.

ఉప ఎన్నికలులో గుజరాత్, మహారాష్ట్ర, త్రిపురలలో బీజేపీ విజయం సాధించగా, బారామతిలో సునేత్రా పవార్ దేశంలోనే అత్యధిక ఓట్ల మెజారిటీతో కొత్త రికార్డు సృష్టించారు.

**NSD**

------------------------------

**PINARAYI VIJAYAN RESIGNS**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి పినరయి విజయన్ తన పదవికి రాజీనామా చేశారు. కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ పినరయి రాజీనామాను ఆమోదించారు.

కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు ఆ పదవిలో కొనసాగాలని గవర్నర్ విజయన్‌ను కోరారు. రాష్ట్ర ఎన్నికల్లో అధికార ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంపై యూడీఎఫ్ విజయం సాధించడంతో విజయన్ తన రాజీనామాను సమర్పించారు.

**NSD**

------------------------------

**WEST BENGAL COUNTING (0205)**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధించి, తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ముగింపు పలికి, రాష్ట్రంలో సరికొత్త రాజకీయ శకాన్ని ప్రారంభించింది. అత్యంత కీలక భవానీపూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి **మమతా బెనర్జీ**, బీజేపీ అభ్యర్థి **సువేందు అధికారి** చేతిలో 15 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. బహరంపూర్ స్థానంలో సీనియర్ కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి ఓటమి చెందారు. బెంగాల్ చరిత్రలోనే అత్యధికంగా **92.47 శాతం** ఓటింగ్ నమోదైంది. ఫాల్తా నియోజకవర్గంలో పోలింగ్ రద్దవడంతో మే 21న మళ్లీ ఎన్నిక జరగనుంది. 148 స్థానాల మెజారిటీ మార్కును బీజేపీ సునాయాసంగా దాటి, పశ్చిమ బెంగాల్‌లో తన పట్టును నిరూపించుకుంది.

**NSD**

------------------------------

**MORN. TAMIL NADU RESULTS**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభంజనం సృష్టించింది. పార్టీ స్థాపించిన తర్వాత తొలి ఎన్నికల్లోనే 108 స్థానాలను గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. పార్టీ అధినేత సి. జోసెఫ్ విజయ్ తాను పోటీ చేసిన పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ రెండు స్థానాల్లోనూ ఘనవిజయం సాధించారు.

మరోవైపు, అధికార డీఎంకే 59 స్థానాలకు పరిమితమవ్వగా, ఏఐఏడీఎంకే 47 స్థానాలను దక్కించుకుంది. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ చెన్నైలోని కొలత్తూరులో టీవీకే అభ్యర్థి వి.ఎస్. బాబు చేతిలో 8,700 ఓట్ల తేడాతో ఓటమి పాలవ్వడం గమనార్హం. అయితే, ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ చేపాక్-తిరువల్లికేణి స్థానాన్ని నిలబెట్టుకున్నారు. కేంద్ర మంత్రి ఎల్. మురుగన్ టీవీకే అభ్యర్థి కమలి చేతిలో ఓడిపోయారు.

**NSD**

------------------------------

## GOVT WEST ASIA- BRIEF

దేశవ్యాప్తంగా ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల వద్ద ఎలాంటి కొరత లేదని ప్రభుత్వం తెలిపింది. వాణిజ్య ఎల్పీజీ సరఫరా సుమారు 70 శాతం వరకు పునరుద్ధరించబడిందని పేర్కొంది. న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ, ఏప్రిల్ నెలలో 2.15 లక్షల టన్నులకు పైగా వాణిజ్య ఎల్పీజీ విక్రయాలు జరిగాయని తెలిపారు. ఆటో ఎల్పీజీ విక్రయాలు ఇప్పటివరకు సుమారు 11వేల 100 టన్నులకు చేరుకున్నాయని చెప్పారు. అలాగే, ఈ నెలలో 5 కిలోల సామర్థ్యం గల 23 లక్షలకు పైగా సిలిండర్లు అమ్ముడైనట్లు సుజాత శర్మ వెల్లడించారు.

**Byte - Sujata Sharma**

**NSD**

**------------------------------**

## OIL PRICES JUMP

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, మధ్యప్రాచ్య గల్ఫ్ ప్రాంతంలోని నౌకలపై ఇరాన్ దాడులను తీవ్రతరం చేయడంతో, సోమవారం అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు 6 శాతం మేర పెరిగాయి. బ్రెండ్ క్రూడ్ బ్యారెల్‌కు 6.27 డాలర్లు పెరిగి 114.44 డాలర్ల వద్ద ముగిసింది.

యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ బ్యారెల్‌కు 4.48 డాలర్లు పెరిగి 106.42 డాలర్ల వద్ద స్థిరపడింది.

గల్ఫ్ ప్రాంతంలో ఆందోళనలు పెరగడం, సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉండటంతో చమురు ధరలు పెరిగాయి.

**NSD**

**------------------------------**

## IMD-UTTRAKHAND DELHI

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ, రుద్రప్రయాగ్, చమోలి, బాగేశ్వర్ ,పితౌరాఘర్ జిల్లాల్లో రాగల 24 గంటల్లో పిడుగులు, వడగళ్ల వాన ,బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ

ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని కొండ ప్రాంతాలలో అక్కడక్కడా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

మరోవైపు, దేశ రాజధాని ఢిల్లీలో నిన్న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈరోజు వడగళ్ళు, పిడుగులు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున IMD నగరానికి ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఢిల్లీలోని కాశ్మీరీ గేట్, ఇండియా గేట్, అక్షరధామ్, సఫ్దర్‌జంగ్, నెహ్రూ స్టేడియం, డిఫెన్స్ కాలనీ, లజపత్ నగర్ వంటి ప్రాంతాల్లో గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

------------------------------

**IPL CRICKET**

ముంబైలోని వాంఖడే స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై ముంబై ఇండియన్స్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 229 పరుగుల లక్ష్యాన్ని ముంబై ఇండియన్స్ 18.4 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 228 పరుగులు చేసింది. ఈ విజయంతో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి చేరుకుని, ప్లేఆఫ్ ఆశలను సజీవం చేసుకుంది.

**NSD**

------------------------------

**TAPAN** **EP-I**

**04.05.2026**

**REV PM MODI - BJP**

Senior BJP leader and Prime Minister Narendra Modi today said that today is a historic and unprecendented day and expressed gratitude to the people and party workers of West Bengal, Assam, Puducherry, Tamil Nadu and Keralam. Addressing party workers at BJP headquarters in Delhi this

evening, Mr Modi said today heralds a new dawn for the nation and people have placed their trust in India's great democracy, politics of performance and trust in the spirit of 'Ek Bharat Shrestha Bharat'. He expressed happiness that lotus has yet again bloomed due to people's faith. He appreciated BJP President Nitin Nabin for his guidance to party workers. He said wins and losses are part of **democracy and politics** and this time, the world has observed why India is known as Mother of Democracy. He stated that today is a win for India's democracy and Indian Constitution.

**(S/B PM MODI)**

**Prime Minister Modi stated that BJP-NDA governments are in power in more than twenty states of the country and BJP's mantra is "Citizen is God." He said party is dedicated to serving the people, and people are therefore placing more and more trust in the BJP. He emphasised that the people are clearly seeing that where there is BJP, there is good governance and development.**

**(S/B PM MODI)**

**Mr Modi highlighted that the people of Assam have trusted the BJP-NDA for the third time in a row and it's a hat-trick. He called this a big feat in Assam's history. He noted that in the tea garden regions as well, BJP got unprecedented support.**

**Mr Modi assured every citizen of West Bengal that BJP will work relentlessly for the better future of the state. He said that women in the state will now be safe, youths will get employment, and migration will stop, and strict action will be taken against infiltrators. He further stated that in the first Cabinet meeting, the Ayushman Yojana will be cleared.**

Prime Minister said that the record voter turnout in the recently concluded assembly elections paints a bright picture of nation's democracy. **He extended his congratulations to the Election Commission, all its employees, all the personnel involved in the voting process, and the security forces.**

Addressing the party workers, BJP President Nitin Nabin expressed his gratitude to the people of all four States and one Union Territory for giving their support and reposing their faith in the BJP and NDA. He said today's results of the Assembly elections in Assam, West Bengal and Puducherry reflect the unwavering support and trust of the people of the country in the leadership of Prime Minister Narendra Modi. Mr Nabin said that today the BJP has achieved a massive victory in West Bengal, which has come after

the relentless efforts and dedication of the party workers.

**Anupam/Ph/Suparna/Anand/2013 hrs**

**TAPAN : GR EP-I 04.05.2026**

**IMD-UTTRAKHAND**

In Uttarakhand, the Meteorological Department has issued an orange alert of lightning, hailstorms and strong winds for the next 24 hours in Uttarkashi, Rudraprayag, Chamoli, Bageshwar and Pithoragarh districts. Light to moderate rainfall is likely at several places in the hilly districts of the state.

**<><><>SAKSHI SINGH/DEHRADUN/MAIL/1902 HRS**

**SJA NP-I 04.05.2026**

**PINARAYI VIJAYAN RESIGNS**

Keralam Governor Rajendra Vishwanath Arlekar today accepted the resignation of incumbent Chief Minister Pinarayi Vijayan following the Congress-led UDF's victory in the assembly elections. According to Raj Bhavan, the Governor has requested Vijayan to continue in his post until a new government is sworn in and alternate arrangements are made. Vijayan's resignation came after the Congress-led UDF defeated the incumbent LDF government in state elections.

**<><><>SJA/ANI/0128 HRS**

**SJA:MS NP-I**

**04.05.2026**

**WEST BENGAL COUNTING (0205)**

The BJP is poised to script history in West Bengal by forming government with an overwhelming mandate in the state assembly polls. The state will be witnessing its first BJP government since Independence as the Trinamool Congress (TMC) is staring at defeat after 15 years in power, in the first election after Special Intensive Revision (SIR) of electoral roll.

Out of a total of 293 assembly seats, results have been declared for **292** constituencies so far. BJP has bagged **206** seats while Trinamool Congress has won **80** seats and is leading in **01**, Congress and regional Aam Janata Unnayan Party (AJUP) secured two seats each, CPM clinched one seat.

West Bengal Chief Minister and TMC leader Mamata Banerjee faced

defeat in her Bhabanipur assembly constituency. BJP candidate Suvendu Adhikari defeated Mamata Banerjee by more than 15 thousand votes.

Prominent BJP candidates who registered win include, Agnimitra Paul from Asansol Dakshin constituency and Karfa Soumen from the Bhatar seat. Party candidate and one of the Sandeshkhali victims, Rekha Patra won from Hingalganj constituency.

BJP candidate Subrata Maitra defeated Senior Congress leader Adhir Ranjan Chowdhury in Baharampur seat.

On the other hand, TMC's Reyar Hossain Sarkar has emerged victorious from the Bhagawangola seat.

Aam Janata Unnayan Party (AJUP) chief Humayun Kabir has won both Nowda and Rejinagar seats.

Voting for 294 seats in West Bengal was held in two phases on 23rd and 29th of last month. To form the government, a simple majority of 148 seats is needed. Any party or coalition of parties must gain the magic figure to win the election.

West Bengal registered record voter turnout of 92.47 per cent in two-phase polling-- the highest since Independence.

While repolling was held in 11 booths of Magrahat Paschim and four in Diamond Harbour assembly segment on 2nd of May, the Election Commission countermanded polls in the adjacent Falta constituency, citing severe electoral offences and subversion of democratic process during polling in a large number of booths. The fresh poll in that seat will take place on 21st of this month and counting on 24th of May.

More than 2.5 lakh personnel of the Central Armed Police Forces (CAPFs), along with state police, have been deployed in the run-up to the counting.

In the 2021 elections, the TMC had won 215 seats, while the BJP bagged 77, and the Gorkha Janmukti Morcha and ISF one seat each.

**<><><>SJA/ECI/0205 HRS**

**SJA NP-II 04.05.2026**

**OIL PRICES JUMP**

Oil prices jumped about 6% on Monday as Iran stepped up attacks on the United Arab Emirates and ships in the Middle East Gulf over the past 24 hours, the most serious escalation since a U.S.-Iran ceasefire came into force in early April.

Brent futures rose 6.27 $, or 5.8%, to settle at 114.44 $ per barrel, while U.S. West Texas Intermediate (WTI) crude rose 4.48,$ or 4.4%, to settle at 106.42 $.

**<><><>SJA/NET/0210 HRS**

**TRIPTI MP-I 05.05.2026**

**MORN. TAMIL NADU RESULTS**

In Tamil Nadu, actor-turned-politician Vijay's party, Tamilaga Vetri Kazhagam, TVK has created history emerging as the single largest party after winning 108 seats in the first election contested after its formation. TVK Chief C Joseph Vijay won both Perambur and Tiruchy East seats. In the 234-member Assembly, the ruling DMK secured 59 seats, while its main rival, the All India Anna Dravida Munnetra Kazhagam, won 47 seats. Chief Minister M. K. Stalin lost to TVK candidate V. S. Babu at Kolathur in Chennai by a margin of around 8,700 votes. However, his son and Deputy Chief Minister Udhayanidhi Stalin retained Chepauk-Thiruvallikeni. In another major upset, Union Minister of State L. Murugan of the BJP lost to TVK's Kamali S in the Avinashi reserved constituency in Tirupur district. Former Chief Minister O. Panneerselvam, who recently joined the DMK, won from Bodinayakanur constituency.

Among other parties, the PMK won 4 seats, and the Congress secured 5. The BJP, DMDK and AMMK won one seat each. The CPI M, VCK, and Indian Union Muslim League secured two seats each.

**<<>> CB/ 0521**

**TRIPTI MP-II 05.05.2026**

**IPL CRICKET**

In IPL Cricket, Mumbai Indians defeated Lucknow Super Giants by six wickets at Wankhede Stadium in Mumbai last night. Chasing the target of 229 set by Lucknow Super Giants Mumbai overhauled the score 18.4 overs losing four wickets. Earlier, put into bat first, Lucknow Super Giants scored 228 runs for the loss of five wickets in stipulated 20 overs. Ryan Rickelton was declared player of the match.

The win raised Mumbai Indian's position to sixth in points table, keeping its hopes afloat in the tournament. However Lucknow Super Giants, with just 4 points from 9 matches are now dangerously close to

getting knocked out of the race to playoffs.

Today, Delhi Capitals and Chennai Super Kings will clash at Arun Jaitly Stadium in Delhi at 7:30 PM.

**<><><> KAUMUDEE/CB/0441**